


# తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ఆర్థిక తోడ్పాటునివ్వండి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరిన డిప్యూటీ సీఎం భట్టి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం | 22 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5




# నిరుపేద పిల్లలను విద్యావంతులు చేయడమే నా లక్ష్యం.

- ఉన్నవాడితో సమానంగా పేద పిల్లలు చదువులలో ఉన్నతంగా ఎదగాలి.
- పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**తిరుమలాయపాలెం, ఆగస్టు 21, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలో గురువారం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కాకరవాయి, బచ్చోడు, పైనంపల్లి, సుబ్లేడ్, బీరోలు, జల్లేపల్లి, కొక్కిరేణి, తిరుమలాయపాలెం, తెట్టెలపాడు, పిండిప్రోలు గ్రామాలలో పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 91 సైకిల్ ను నిరుపేద పిల్లలకు ఉచిత సైకిల్లో పంపిణీ కార్యక్రమం చేసినారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకుండా ఉండేందుకు మా పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లల ఉన్నత చదువులకు సుదూర ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యం లేక నడిచి వచ్చే పిల్లల సౌకర్యార్థం మా సొంత పి ఎస్ ఆర్ ట్రస్ట్ నుండి పిల్లలకు సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పినారు. పేద పిల్లల ఔన్నత్యాన్ని పెంపొందించి అభివృద్ధి పథంలో అన్ని రంగాలలో నిలపటమే ఇందిరమ్మ ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఏ ఒక్కరు కూడా చదువుల విషయంలో వెనకడుగు వేయకుండా చదువుకోవాలని విద్యాపరంగా

మిగతా 2 లో...



# ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి.

**నేలకొండపల్లి, ప్రజాజ్యోతి:** ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, స మాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు గురువారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు

మిగతా 2 లో...



# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన వేడి ఆహారం అందించండి

- ఐటిడిఏపిఓ రాహుల్.
- విద్యార్థులు గోల్ పెట్టుకొని చదవాలని,వార్డెన్లు హెచ్ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

2 లో..




# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి.

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- 39 కోట్లతో సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారం
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్లు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి
- పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**తిరుమలాయపాలెం, ఆగస్టు 21, ప్రజా జ్యోతి :** పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు

మిగతా 2 లో...

# తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ఆర్థిక తోడ్పాటునివ్వండి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరిన డిప్యూటీ సీఎం భట్టి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ రాష్ట్రంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఆర్థిక తోడ్పాటునందించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కోరారు. గురువారం కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్ లతో పార్లమెంట్ కు వెళ్లి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ఈ మేరకు కలిశారు. తెలంగాణకు సంబంధించిన కీలక ఆర్థిక విషయాలపై చర్చించడంతోపాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు తప్పక ఆర్థిక సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన వేడి ఆహారం అందించండి



**సత్తుపల్లి ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** విద్యార్థినీ విద్యార్థులకు చదువుతో పాటు భవిష్యత్తులో వారు ఏ రంగంలో స్థిరపడతామని మనసులో ఒక గోల్ ఎంచుకుంటారో దానికి స ంబ ంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచి ప్రతిరోజు సాధన చేసేలా సంబంధిత వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు సత్తుపల్లి లోని గిరిజన సంక్షేమ బాలురు, బాలికల పి ఎం హెచ్ వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహాలలోని డార్మెటరీ, వంట గదులు, సామాన్లు భద్రపరిచే స్టోర్ రూమ్ లు మరియు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా వేడిగా వండిన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించాలని, ఇటీవల భద్రాచలం గురుకులం, కల్లూరు ఆశ్రమ పాఠశాలలో ఆహారం సరిగా లేనందున పిల్లలు అస్వస్థకు గురైన విషయాన్ని సంబంధిత వార్డెన్ లో దృష్టిలో పెట్టుకొని, జిసిసి ద్వారా సరఫరా చేసే నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో చెక్ చేసుకున్న తర్వాతనే తీసుకోవాలని, డేట్ అయిపోయిన ఆహార సామాగ్రి ఏమైనా ఉంటే వెంటనే తీసివేయాలని అన్నారు. స్టోర్ రూమ్ లో నాసిరకం సరుకులు కొన్ని ఉండడంతో స్టోర్ లో ఉన్న సరుకుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ కు సూచించారు. కూరగాయలు వారానికి సరిపడా కాకుండా రెండు మూడు రోజులకు ఒకసారి తాజా కూరగాయలను మాత్రమే తీసుకొని రావాలని, ప్రతిరోజు అందించే పండ్లు వివిధ రకాలు ఉన్నవి తీసుకొని విద్యార్థులకు అందించాలని, వంట చేసే సిబ్బంది శుభ్రతను పాటించాలని, ప్రతి రోజు వంటగది మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు చదివే సబ్జెక్టులతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు చదివి పరీక్షలు బాగా రాసేలా చూడాలని అన్నారు. పరిసరాలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని, వసతి గృహాలకు ఏమైనా మరమ్మత్తులు ఉంటే చేయించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ,పోటీ ప్రపంచంలో సమస్యలను అధిగమించి జీవితంలో మీరు స్థిరపడడానికి ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని దానికి తగినట్లు చదువులో ముందుండాలని, మీరు డాక్టర్లు కావాలన్నా, ఇంజనీర్లు కావాలన్నా, కలెక్టర్లు కావాలన్నా మరియు ఇతర రంగాల్లో ఉద్యోగాలు సంపాదించి ముందుకు పోవాలంటే తప్పనిసరిగా పోటి పరీక్షలకు సంబంధించిన కాంపిటేటివ్ పరీక్షలకు పూర్తిస్థాయిలో విజ్ఞానం పెంపొందించుకోవడానికి దానికి సంబంధించిన పుస్తకాలు ప్రతి రోజూ ఒక గంట పాటు సాధన చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ లు రాములు, మాధవి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లలకు విద్యావంతులు చేయడమే నా లక్ష్యం.

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వం నుండి కావలసిన మౌలిక సదుపాయాలు అన్నింటిని ప్రభుత్వం ఏర్పరుస్తుందని, ధనిక పేదరికం అనే భేదం లేకుండా విద్యను అభ్యసించాలని. అదేవిధంగా జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలలు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పిల్లలకు మెరుగైన విద్యను అందించి పిల్లలకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చదువు చెప్పాలని దీనితోపాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని గ్రామంలోని కుటుంబాలలో ఉన్న పిల్లలని ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్ళించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రైవేటు పాఠశాలలలో పిల్లలు చేరకుండా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని. ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను ఇంకా ఘనంగా పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ఎంఈఓ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎం బి ఎం జ్యోతి విజయ్ కుమారి ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్, టీ తులసి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సుజాత, సిఆర్పి పప్పుల స్పందన, వి వేణు, పి లలిత, టి సునీత, వలి ఉమారాణి, లక్ష్మణ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు ఉప్పునూతల నాగేశ్వరరావు, జడల నగేష్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, మిరియాల విక్రం రెడ్డి, పోట్ల కిరణ్, దూదిమెట్ల వెంకట్, లంజపల్లి శ్రీనివాస్, వెన్నం సుధాకర్ రెడ్డి, తాటికొండ కిరణ్, సిరి గద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, షేక్ సైఫుద్దీన్, చామకూరి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య, రావూరి యాకుబ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు

(మొదటి పేజీ తరువాయి...)

శంకుస్థాపనలు చేసారు.గువ్వల గూడెం గ్రామంలో ఖమ్మం కోదాడ జాతీయ రహదారి నుండి బాల సముద్రం వరకు కోటి 55 లక్షల రూపాయలతో చేపట్టిన బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 25 లక్షలతో నిర్మించనున్న నేలకొండపల్లి ఏరియా పశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు,బుద్దారం గ్రామంలో 7 కోట్లతో చేపట్టిన నేలకొండపల్లి గండ్రాయి రోడ్డుపై బ్రిడ్జి పనులకు,అప్పలనరసింహాపురంలో 14 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గువ్వల గూడెం గ్రామంలో గతంలో 78 లక్షలు ఖర్చు చేసి అంతర్గత సిసి రోడ్లు వేయడం జరిగిందని,ఆసుపత్రి నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేశామని అన్నారు.గత 20 నెలల కాలంలో గువ్వలగూడెం గ్రామానికి 2 కోట్ల 60 లక్షల వరకు అభివృద్ధి నిధులు మంజూరు చేసామని అన్నారు.నేలకొండపల్లి పట్టణానికి సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసామని, కోటి 59 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని అన్నారు. బౌద్ధ స్తూపం అభివృద్ధికి 2.5 కోట్లు మంజూరు చేశామని,త్వరలోనే వీటికి టెండర్లు పిలుస్తామని,గ్రంథాలయానికి 53 లక్షలు, మొత్తం కలిపి నేలకొండపల్లి మండల కేంద్రానికి దాదాపు 13 కోట్లు అభివృద్ధి కోసం అందించామని మంత్రి తెలిపారు.బుద్ధారం గ్రామంలో 45 లక్షలతో సిమెంట్ రోడ్డు, బుద్ధారం తండా రాజారం పేట నుండి అకారం వాగు వరకు 2 కోట్లు,బుద్దారం నుంచి రాజారం వరకు కోటి 97 లక్షలతో బీటీ రోడ్డు,మొత్తం గడిచిన 18 నెలల కాలంలో బుద్ధారం గ్రామానికి 11 కోట్ల 40 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ, ఉగాది నుంచి రేషన్ లో సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్,పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి.

(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. సుబ్లేడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు, స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మేకల తండా వరకు 5 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు గ్రామంలో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని అన్నారు.



రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతన్నలకు గతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని అన్నారు. అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామం లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలు కూడా కొంత తగ్గు ముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చూసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఈ ఈ పి విన్సెంట్ ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ ప్రభాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, ఎంఈ ఓ శ్రీనివాసరావు, ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.బి.ఎన్ జ్యోతి, విజయ కుమారి, ఈ ప్రభాకర్ రెడ్డి, తులసి, పి డి ఎస్ సుజాత, సి ఆర్ పి పప్పుల స్పందన, ఉపాధ్యాయులు, సిబ్బంది రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్ లు ఉప్పునూతల నాగేశ్వర రావు, జడల నగేష్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, మిరియాల విక్రం రెడ్డి, పోట్ల కిరణ్, లంజపల్లి శ్రీనివాస్, మెట్టు అనిల్, దూదిమెట్ల వెంకట్, జాల కిరణ్, తాటికొండ కిరణ్, సిరి గద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, షేక్ సైఫుద్దీన్, చామకూరి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య, రావూరి యాకూబ్ రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు సేవలు అభినందనీయం ఎమ్మెల్యే రాగమయి

- పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా.



**సత్తుపల్లి ఆగస్టు21(ప్రజా జ్యోతి)** పారిశుధ్య కార్మికుల సేవలు అభినంద నీయమని,వారి పనితనానికి మనము ఏమి చేసినా సరిపోవు,వారి రుణం తీర్చుకోలేమని సత్తుపల్లి శాసన సభ్యు రాలు డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్ అన్నారు. గురువారం మున్సి పల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మి కులకు 128మందికి రైన్ కోట్స్, షూస్, గ్లౌజులు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలంతో సంబంధం లేకుండా ప్రజ లకు సేవలు చేస్తున్నారని,వారి సేవలు అమోఘమైనవని కొనియాడారు. కరోనా సమయాల్లో ప్రాణాలకు త్యాగం చేసి ఎన్నో సేవలు చేశారని, పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాలి అని తెలుపగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా మీకు అండగాఉండి ,జీతాలు పెంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. చిత్త శుద్ధితో పనిచేయండి,ఏ ఇబ్బంది ఉన్నా నేను చూసుకుంటాను, అని కార్మికులకు అభయము ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ,తోట సుజలరాణి,గాదె చెన్నారావు,కమల్ పాషా,మునిసిపల్ సిబ్బంది,కార్మికులు ఉన్నారు.

# సిపీఎం పార్టీ సీనియర్ నాయకులు దొంగల కోటయ్య సంస్మరణ సభ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** గురువారం ఖమ్మం లో జరిగిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దొంగలకోటయ్య సంస్మరణ సభలో పాల్గొన్న సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఈ సందర్భంగా మాట్లా డుతూ నిరంతరం ప్రజల కోసం పాటుపడ్డ నాయకులు కామ్రేడ్ దొంగల కోటయ్య. సిపిఎం పార్టీ అంటే ప్రాణం ఉన్న వ్యక్తి కామ్రేడ్ దొంగలకోటయ్య. పార్టీ సిద్ధాంతాలను తూచా తప్పకుండా పార్టీ ఏది చెపితే అది చేసుకుంటూ వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్లిన వ్యక్తి కామ్రేడ్ దొంగలకోటయ్య. పేదల పక్షాన నిలబడుతూ పేదల కోసం అనునిత్యం పోరాడుతూ పేదలతో ఉంటూ పలు ఉద్యమాల్లో పాల్గొని సేవలు చేసుకుంటూ అనునిత్యం సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఎంతో పాటుపడ్డ నాయకుల్లో ఒక నాయకులని కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఎం సాయిబాబు,బి.వెంకట్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు పాలడుగు భాస్కర్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గ వీటి సరళ, బండి రమేష్ కళ్యాణంవెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగే శ్వరరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,పార్టీ సీని యర్ నాయకులుపి.రాజారావు,పొన్నంవెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు వై.విక్రమ్,మాదినేని రమేష్,బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాస రావు, బండి పద్మ,తదితరులు ఉన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో పని చేయాలి

- నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం 46వ డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రెయిన్ పైన స్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్శనలో కమిషనర్ పనుల నాణ్య త,పరిమాణాలు, ఉపయోగిస్తున్న మెటీరియల్ ప్రమాణాలను పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు , నాణ్యత ప్రమాణాల తో పూర్తి చేయాలని ఆదేశించారు.కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పారదర్శకంగా,నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ జరుగుతు న్నాయని, పనులు పూర్తయ్యాక ప్రజలకు సౌకర్యాలు మరింత మెరుగ్గా అందు బాటులోకి వస్తాయని తెలిపారు.ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ విభాగ అధికా రులుతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి



**కారేపల్లి, ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ. ఆధ్వర్యంలో గురువారం సింగరేణి ఎంపీడీవో ఆఫీస్ లో సూప ర్డెంట్ కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మాస్ లైన్ నాయకుడు గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు ప్రభుత్వ స్థానిక సంస్థల నిధులు మంజూరు చేసి గ్రామాల్లో పారిశుధ్యం అభివృద్ధి పనులు చేప ట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షుడుపులగాని సత్తిరెడ్డి, రైతు సంఘం నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు, రావుల నాగేశ్వరావు, ధరావత్ సక్రు నాయక్,కోయిల శ్రీనివాస రావు (డ్రైవర్) తదితరులు పాల్గొనడం జరిగింది.

## వినాయక మండపాలకు పర్మిషన్ తీసుకోవాలి

- కారేపల్లి ఎస్ఐ బి. గోపి.



**కారేపల్లి, ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గ్రామాలలో రాబోవు వి నాయక చవితి సందర్భంగా వినాయక ఉత్స వాల నిర్వహించు కమిటీ వారు తప్పకుండా పర్మిషన్లు తీసుకొని వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని కారేపల్లి ఎస్ఐ బైరు గోపి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయ న మాట్లాడుతూ వినాయకుడి మండపం ఏర్పాటు చేసే స్థలం వద్ద అంగీకార పత్రము, విద్యుత్ శాఖ అనుమతి పత్రము తీసుకొని పోలీస్ స్టేషన్లో సమర్పించి అనుమతి తీసుకోవాలని పేర్కొ న్నారు. డీజే లకు ఎలాంటి అనుమతులు లేవు, పై నిబంధనలను ఎవరైనా అతిక్ర మించి వినాయక మండపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన సో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మల్లవరంకు రోడ్లు, కల్వర్టులు మంజూరు చేయాలని దయానంద్ కు వినతి



**తల్లాడ, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను తల్లాడ మండలం లోని మల్లవరం గ్రామానికి చెందిన రైతులు పూనాటి కోటేశ్వరరావు, పుప్పాల శివరామకృష్ణ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయనకు వినతి పత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా అభి వృద్ధికి నోచుకోని రోడ్లు, కల్వర్టులు నిర్మించాలని, సుమారు ఒక కోటి 14 లక్షల ఎస్టిమేషన్ పత్రాన్ని ఆయనకు వినతి పత్రం అం దించారు.వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనుల కోసం విన తిపత్రం అందించామని, దీంతో ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మల్లవరం గ్రామ రైతులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లాపంచాయతీ అధికారి ఆశాలత .



**ముదిగొండ ఆగస్టు21 (ప్రజాజ్యోతి ):**ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం ఖానాపురం పండ్రేగుపల్లి తదితర గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు అవగాహన కల్పించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మరియు గ్రామాలలో చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్ర మాలు జ్వరాల సర్వే డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఇందిరమ్మ ఇండ్లు ప్రధానమంత్రి ఆవాస యోజన స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మొదలగు వాటి పై సమీక్ష నిర్వహించి పురోగతి సాధించుటకు పలు సూచనలను తెలియజేసి నారు ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎంపీడీవో శ్రీధర్ స్వామి ఎంపీవో వాల్మీకి కిషోర్ మరియు హౌసింగ్ ఏఈ సతీష్ గ్రామ కార్యదర్శి డి సురేష్ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహ మ్మద్ అజ్గర్ సీహెచ్ నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి

- జవాన్ అనిల్ కుమార్ కు నివాళులర్పించిన నాయకులు.
- కారేపల్లి అజ్మీర వీరన్న.



**కారేపల్లి ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** భారత సైన్యంలోనే 23వ మరాఠాలైట్ ఇన్స్పెక్టర్ బెటాలియన్ లో పనిచేస్తున్న సింగరేణి మండల పరిధిలోని సూర్య తండకు చెందిన జవాన్ బానోతు అనిల్ కుమార్ ఇటీవల కాశ్మీర్ ఎత్తైన కొండ ప్రాంతాల్లో కుమ్మింగ్ చేస్తున్న క్రమంలో కాలుజారి లోయలో పడి మృతి చెందిన అనిల్ కుమార్ దశదిన కార్యక్రమం గురువారం తన స్వగ్రామమైన సూర్య తండలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయ కుడు అజ్మీర వీరన్న హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ కుమార్ మృతిచెందరం చాలా బాధాకరమని పేర్కొన్నారు. సైనికుడిగా సేవలు అందించడానికి ఒక దృఢ సంకల్పంతో ఆర్మీలో చేరి తన ప్రాణాలను చిన్న వయసులోనే దేశం కోసం వదులుకున్నా డని అన్నారు. కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తన భార్య రేణుకకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు ఈనాటి వరకి ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి ఏ ఒక్క మంత్రి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్



**పెనుబల్లి ప్రజా జ్యోతి :**పిల్లల కొత్త ఆధార్ తో పాటు అప్డేట్ కోసం ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండల కేంద్రంలో మండల విద్య శాఖ కార్యా లయం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పిల్లల కోసం ప్రత్యేకంగా ఆధార్ నమోదు ఆధార్ అప్డేట్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు తమ పిల్లల ఆధార్ నమోదు చేసుకోవాలని ఈ సేవను ప్రతి ఒక్కరు సధ్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సత్యనారాయణ కోరారు.

## వీరజవాన్ అనిల్ కుమార్ కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక సహాయం




**కారేపల్లి, ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** కాశ్మీర్ లో దేశం కోసం వీరమరణం పొంది న సింగరేణి మండల పరిధిలోని సూర్య తండ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ అనిల్ కుమార్ కుటుంబానికి గురువారం తన చిన్ననాటి మిత్రులు విద్యావాన్ హైస్కూల్ SSC 2009 బ్యాచ్ వారు సహాయం అందించారు. అందరూ కలసి ₹1,00,000 రూపాయలు సేకరించి, ఆ మొత్తాన్ని SBI బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్ గా అనిల్ కుమార్ కుమారుని పేరుతో జమ చేశారు. ఈ నిర్ణయం ఆయన కుమారుడి భవిష్యత్తుకు ఒక చిన్న భరోసాగా నిలుస్తుందని మిత్రులు పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

- ఎంపీడీవో కు వినతి పత్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** రఘునాధపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో బ్లీచింగ్ చెల్లించాలని మురికి కాలువలు శుభ్రం చేయాలని మురికి వలన దోమలు ఈగలు వాలకుండా వాటి వలన డెంగ్యూ.మలేరియా విషజ్వరాలు రాకుండా చూడాలని ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే లో తూ. లక్ష్మణ్ మాట్లాడుతూ మండలంలో తక్షణమే గ్రామపంచాయతీ నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న పరిశుద్ధాన్ని నిర్మూలించాలని గ్రామాల్లో నీళ్లు నిలిచిన చోట మరమ్మతు చేయాలని నీళ్లు నిలిచిన చోట దోమలు ఈగలువాలకుండా చూడాలని ఆ ఈగల వలన డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వ్యాపించకుండా మండల ప్రజల్ని కాపాడాలని ఆయన కోరారు గ్రామాల్లో డాక్టర్లను పరిరక్షణ చేసేటట్లు చేయాలని. డాక్టర్ల ద్వారా చెత్త సేకరించాలని తద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కేలోతూ. పాపారావు ధరావత్ లక్ష్మణ్ జరపల దేవల నాయక్ ప్రగతిశీల యోజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జాటోతు ప్రేమ్ సింగ్. గుగు లోతూ. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ, డ్రైనేజ్ పనులన పరిశీలన

- మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం 8వ డివిజన్ పరిధిలోని బల్లేపల్లి, బలపేట రోడ్డులో నిర్మాణం పూర్తయిన డ్రైనేజీ పనులను పరిశీలించారు.ఈ సందర్భనలో కమిషనర్ డ్రైనేజీ పనుల నాణ్యత, పరిమాణం,పనితీరు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పౌరులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు ప్రమాణాలు పాటిస్తూ జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ,డ్రైనేజీ సదుపాయాలు మెరుగ్గా ఉండడం వల్ల వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గుతాయని,పౌరులు ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించేందుకు ఇది దోహదం చేస్తుందని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణ,మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఎస్సై పొదిలి వెంకన్న



**బోనకల్,ఆగస్టు21,(ప్రజాజ్యోతి):** ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని మండల ఎస్సై పొదిలి వెంకన్న గురువారము పత్రికా ప్రకటనలో తెలిపారు.గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వ్యక్తులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం నిర్దేశించిన అనుమతులు పొందాలన్నారు.ప్రజలు సులభంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనంకు అనుమతులు పొందవచ్చునని ఎస్సై తెలిపారు,పబ్లిక్ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత పంచాయితీ వారి అనుమతి తీసుకోవాలాన్నారు,సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవాళ్లు అటువంటి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు,విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు గాని ట్రాఫిక్ గాని ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు,పోలీస్ స్టేషన్ ద్వారా డీఎస్పీ వద్ద అనుమతి తీసుకుని మాత్రమే మైకులు సౌండ్ బాక్స్ లు వంటివి పెట్టుకోవాలి. ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలి.విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారులు నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి ఎటువంటి షార్ట్ సర్క్యూటలకు తావు ఇవ్వకుండా లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఇతర మతాల వారికి గాని ప్రార్థన మందిరాలకు గాని ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు, విభేదాలకు చోటు ఇవ్వకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు,సాంస్కృతిక కార్యక్రమాలు పేరిట అశ్లీల నృత్యాలు రికార్డింగ్ డాన్సులు,కొజ్జా మేళములు వంటివి జరిపినట్లయితే తగిన చట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,బలవంతంగా ఎవరినైనా చందాలు వసూలు చేస్తే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు,మండపానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూలైన్లు బారికేళ్ళు వంటివి ముందుగానే పెట్టుకోవాన్నారు, ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాన్నారు,ఊరేగింపు సమయంలో నిమజ్జనం చేయడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించకుండా శాంతిభద్రతలకి భంగం కలిగించడం వంటివి చేయరాదనీ అటువంటి వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు,ఊరేగింపు తేదీ,ఊరేగింపులో పెట్టదలిచిన కార్యక్రమాలు వివరాలు ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగింపులో ఉపయోగించే వాహనాలు డ్రైవర్ల రికార్డులు ఆధార్ కాపీలు పోలీసు వారికి అందించాలాన్నారు.మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని ఆయన స్పష్టం చేసారు.ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టేందుకు వచ్చే అధికారులు పరిశీలించేందుకు అందుబాటులో ఉండాలన్నారు. ఏ విధమైన గొడవలు జరిగిన కమిటీ వారే పూర్తీ బాధ్యత వహించాలని తెలిపారు,గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు,ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవడానికిపోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని ఎస్సై వెంకన్నకోరారు.

## తల్లాడ మాజీ ఎంపీటీసీ రామ తులిశమ్మ మృతి



**తల్లాడ, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు వేమిరెడ్డి కృష్ణా రెడ్డి సతీమణి తులిసమ్మ మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. గత ఎంపీటీసీ ఎన్నికల్లో ఆమె విజయం సా ధించారు. ఎంతో సౌమ్యంగా ఉండే ఆమె ఆకస్మిక మృతి పట్ల తల్లాడ మండల ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అదేవిధంగా కృష్ణా రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఉన్నారు. నేడు నారాయణపురం గ్రామంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## అధనపు గదుల నిర్మాణం కొరకు మంత్రి పొంగులేటిని కలిసిన లాయర్ దార సుధాకర్



**పాలేరు ఆర్సి ఆగస్టు 21 ప్రజాజ్యోతి:** కూసుమంచి మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కొరకు గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ కలిసిన కాంగ్రెస్ నాయకులు లాయర్ దార సుధాకర్ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అతి తోరలో పాఠశాల కోసం నిధులు మంజూరు చేస్తామనీ తెలిపారు.కూసుమంచి మండల కేంద్రంలోని గట్టుసింగారం లో ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కొరకు తిరుమలయపాలెం మండలం సుబ్లెడ్ గ్రామంలో మంత్రి పర్యటన లో గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నీ కలిసిన విషయం తెలియచేసిన కాంగ్రెస్ నాయకులు లాయర్ దార సుధాకర్ ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు ఉన్న గట్టుసింగారం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు గదులు లేక బయట చెట్ల కింద కూర్చొని చదువుకోవాల్సి వస్తుంది అని వర్షం వచ్చినపుడు విద్యార్థులు ఇబ్బందులు గురి అవుతున్నారు అని గట్టుసింగారం ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు నిర్మించి పిల్లల మనుగడకు దోహద పాడుతారు అని గ్రామంలో వివిధ సమస్యల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి లాయర్ సుధాకర్ వివరించారు. అతి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## భట్రాజులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

- సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రామకోటమరాజు



**తల్లాడ, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి కులానికి చెందిన భట్రాజులకు ప్రాధాన్యం కల్పించాలని ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రామకోటమరాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తల్లాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మా ట్లాడుతూ 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కి భట్రాజులు అండగా ఉండి ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించారని గు ర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి స్వాగతిస్తున్నామని, బీసీల్లో కొన్ని వర్గాలకు మాత్రమే న్యాయం జరుగుతుందని, అలా కాకుండా అన్ని కులాలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భట్రాజులు విద్య, వైద్య అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అదేవిధంగా కొన్ని కుటుంబాలు వెనకపడ్డాయని, వారికి భట్రాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. స్థానిక సంస్థల్లో ప్రాధాన్యమిస్తూ నామినేటెడ్ పదవులను కూడా అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల జిల్లా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బట్రాజు సంఘ పెద్దలు మందపాటి వెంకటరాజు, ధూపాటి భద్రరాజు, బహటం కృష్ణంరాజు, ధూపాటి శ్రీనివాసరాజు, సరికొండ నాగరాజు, సీతారామరాజు, కోటిసూర్యరాజు, పాల్గొన్నారు.

## పెద్దబిరవల్లి ఫిడర్ పరిదిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బోనకల్ ఆగష్టు 21,(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని రావినూత 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి నూతన 33 కెవి లైన్ నిర్వహణ జరగడం వల్ల పెద్దబిరవల్లి ఫిడర్ పరిధిలోని పెద్దబిరవల్లి,జానకిపురం, చిన్న బిరవల్లి,నారాయణపురం,గ్రామాల్లో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 03:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని. విద్యుత్ శాఖ ఏఈ. టీ.మనోహర్ తెలియజేశారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం ఎమ్మెల్యే రాగమయి.

**సత్తుపల్లి ఆగస్టు21(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి మండలంలోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు 752 మందికి కోడ్ హోప్ గ్లోబల్ మరియు సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 8వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థినులందరికీ శానిటరీ నాప్కిన్స్, అయిదు పాఠశాలలకు ఇన్సినిరేటర్ ను గౌరవ సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికలు అందరూ ఆరోగ్యం మరియు పరిశుభ్రతను పాటించి ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో స్థిరపడాలని సూచించారు. అమెరికాలో నివాసం ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్న ముగ్గురు విద్యార్థినులు బొలుసు అన్య, బొల్లినేని పల్లవి ,ఆళ్ల లిఖితశ్రీ లు పార్ట్ టైం జాబ్ చేస్తూ సంపాదించిన డబ్బుల నుంచి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఈ సంస్థల ప్రతినిధి శ్రీ యం. నరసింహారావును మరియు మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎన్ రాజేశ్వర రావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తోట సుజలారాణి, ప్రధానోపాధ్యాయులు శైలకుమారి, జయరాజు, నాగమణి, అజయ్ కుమార్, సమద్, సత్యనారాయణ రెడ్డి, రియాజుద్దీన్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నానో యూరియా తో అధిక లాభం

- ఏవో బట్టు అశోక్ కుమార్.



**కారేపల్లి, ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు ఉన్నాయని సింగరేణి మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. గురువారం కారేపల్లి సోసైటీ కార్యాయంలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంటలకు నానో యూరియా స్ప్రే చేయటం ద్వారా ఆకు ద్వారా మొక్కకు అందుతుంది, దీని వలన నత్రజని మొక్కలకు పుష్కలంగా అందుతుంది, యూరియా ద్వారా నత్రజని అందించే పక్రియ తో 50శాతం నత్రజని గాలిలో కలిసి వృద్ధా అవుతుందన్నారు. నానోయూరియా స్ప్రేతో తక్కువ ఖర్చు అవుతుందన్నారు. నానో యూరియా లిక్విడ్ లో పురుగుమందు కలిపి స్ప్రే చేసుకోవచ్చన్నారు. యూరియా కొరత లేదని, రైతులు యూరియాను అధికంగా నిల్వ చేసుకోవద్దాన్నారు. మండలంలో యూరియా సేల్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాలతో పంట చేలలో నిల్వ ఉన్న నీటిని తొలగించుకోవాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్నపంటల ప్రాధమిక సర్వే చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో ఎస్ కె.మున్నీ, సోసైటీ కార్యదర్శి బోల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం

- కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు రాయల వీరస్వామి
- భవిష్యత్తులో కూడా మా సహకారం అందిస్తాం
- బీమవరుపు పుల్లారావు.





**పాలేరు ఆర్సీ ఆగస్టు21 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠ శాల కు దాతల సహకారం అభినందనీయమని కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు రాయల వీరస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని తుర్కగూడెం పాఠశాలలో దాతలు అందించిన డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డులను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ సుమారు లక్షన్నర రూపాలయలు ఖర్చు చేసి విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు, గ్రీన్ బోర్డులు అందించి తమ దాతృత్వం చాటుతూ పాఠశాలలు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రకాశ్ ప్రాజెక్ట్స్ అధినేతలు బత్తినేని ప్రకాశ్,స్వాతి లు బీమవరపు పుల్లారావు ద్వారా అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బీమవరుపు పుల్లారావు మాట్లాడుతూ తాను కూడా గవర్నర్ స్కూల్ లో చదివాము అని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లు బలోపేతం ద్వారానే మాత్రమే అన్ని వర్గాల విద్యార్థులకు మంచి చదువులు అందుతాయి అని తెలిపారు. రాబోయే కాలంలో కూడా తమ కుటుంబం నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులు బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులు, దాతలు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు . అనంతరం ఈ సందర్భంగా పుల్లారావును స్కూల్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం నరేంద్ర, వై విక్రమ్, కే బాబ్జి, ఎంఎ జబ్బార్, ఏఏపీసీ చైర్ పర్సన్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సీహెచ్ సుభాషిణి, రాధిక, సీఆర్పీలు వెంకటేశ్వర్లు, జాఫర్ , గ్రామస్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## కళాకారుడు కోంద్రు హుస్సేన్ కు అమెరికా ఆహ్వానం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 21, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోక్ డాన్సర్, మ్యూజిక్ ప్లేయర్ కోంద్రు హుస్సేన్ కు అమెరికా లోని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగే సిల్వర్ జూబ్లీ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడానికి గాను ఆహ్వానం అందడం జరిగింది. ప్రపంచ స్థాయి వేదిక పై తన కళను ప్రదర్శించడానికి అవకాశం కల్పించిన టీడీఎఫ్ ఫోరం మాజీ ప్రెసిడెంట్ ఏనుగు లక్ష్మారెడ్డి కి ప్రముఖ తెలంగాణ జానపద గాయకులు దండేపల్లి శీనన్నకు, హుస్సేన్ ధన్యవాదాలు తెలియజేశారు, ప్రపంచ దేశాలలో తన కళను ప్రదర్శిస్తున్నందుకు మండల తోటి కళాకారులు కొమ్ము రమేష్, పీడియాల రామ్-లక్ష్మణ్, కోలాటం మాస్టర్ మధు తదితర కళాకారులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

## జిల్లా క్విజ్ పోటీలో కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీకి ద్వితీయ బహుమతి




**పాలేరు ఆర్సీ ఆగస్టు21 ప్రజా జ్యోతి:** జిల్లాలోని ఇరవై ఒక్క ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు తెలంగాణ రాష్ట్ర ఎడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా క్విజ్ పోటీలో కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ద్వితీయ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపల్ వీరభద్రం పర్యవేక్షణలో అధ్యాపకులు,ఈ పోటీల్లో విద్యార్థులు అంతోటి కోమలి, రాము, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించుటకు ఇలాంటి క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని భవిష్యత్తులో మరిన్ని పోటీలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

## బాలల హక్కుల సంరక్షణ సామాజిక బాధ్యత

- ఎస్సై పొదిలి వెంకన్న.



**బోనకల్, ఆగస్టు 21,(ప్రజాజ్యోతి ):** నేటి బాలలే రేపటి పౌరులని, బాల బాలికల హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అని స్థానిక ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్త్రీ శిశు శక్తి భవన్లో జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి దామాల పుల్లయ్య, ఏపీఎం కె.వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ బాలల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతి ఒక్క బాల బాలికలకు విద్యను అందించాలని, అనాధలుగా తల్లిదండ్రులు వదిలిపెట్టిన పిల్లలకి సంరక్షణ, అభివృద్ధి, చికిత్స సామాజిక పునరావాసం కల్పించేలాగా మనం కృషి చేయాలని అన్నారు. మండల విద్యాధికారి దామల పుల్లయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దానయ్య,ఎఫర్ట్ సంస్థ మండల కోఆర్డినేటర్ సురేష్, అన్ని గ్రామాల వివోలు, ఐకేపి మండల అధ్యక్షురాలు, ఎఫెర్ట్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.